


మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

గురువారం 25 - సెప్టెంబర్ - 2025 ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు


# కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

## అన్నపూర్ణ దేవిగా అమ్మవారు



**విజయవాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమి స్తున్నారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు యాత్రికుల రద్దీ కొనసాగింది. నిన్న ఒక్కరోజు అమ్మవారిని లక్ష మంది ప్రజలు దర్శించుకున్నారు. పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ఇక ప్రసాద విక్రయాలు, టిక్కెట్ల అమ్మకాలతో రెండోరోజు సాయంత్రం 5 గంటలకే ఆలయానికి రూ. 25.48 లక్షల ఆదాయం సమకూ రినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. రూ.300 టిక్కెట్లపై రూ. 8.99 లక్షలు, రూ.100 టిక్కెట్లపై రూ. 3.16 లక్షలు, లడ్డూ ప్రసాద విక్రయాలపై రూ. 11.53 లక్షల ఆదాయం వచ్చినట్లుగా ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు.

# ఏపీకి ఉపరాష్ట్రపతి స్వాగతం పలికిన గవర్నర్, సీఎం

- రెండు రోజుల పర్యటన కోసం విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి
- గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- స్వాగతం పలికిన వారిలో మంత్రి నారా లోకేశ్
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన రాధాకృష్ణన్
- కనకదుర్గమ్మ దర్శనం, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్న ఉపరాష్ట్రపతి



**విజయవాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఏపీ పర్యటనకు విచ్చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన బుధవారం విజయవాడలోని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ఉన్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముందుగా ఆయన విజయవాడ ఇంద్ర కీలాద్రిపై కొలువైన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆ తర్వాత పున్నమిఘాట్ వద్ద జరగనున్న 'విజయవాడ ఉత్సవ్' వేడుకలకు హాజరయ్యారు.




## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2వ పేజీలో

# పంచహారతి అందుకున్న కనకదుర్గమ్మ




**విజయవాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** దసరా ఉత్సవాల్లో జగన్మాత దుర్గమ్మకు సమర్పించే పంచహారతులకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. మూలవిరాట్‌కు ఎదురుగా హారతులు వీక్షించే అవకాశం పరిమితం కావడంతో ఆ సమయంలో అన్ని దర్శనం క్యూలైన్లలో భక్తులను నిలిపివేస్తారు. సాయంత్రం 6.45 గంటల నుంచి 7.15 వరకు వీటిని వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అర్చకులు జగన్మాతకు సమర్పిస్తారు. హారతులు తిలకిస్తే కోరిన కోరికలు నేరవేరడంతోపాటు సంపూర్ణ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. వత్తులు, కర్పూరంతో హారతి ఇచ్చిన తర్వాత భక్తులు స్వీకరిస్తారు. నక్షత్ర హారతి: సమస్త మానవాళికి వెలుగును ప్రసాదించేవి నక్షత్రాలు. ఇవి జ్ఞాన సిద్ధిని కలిగిస్తాయి. 27 వత్తులు నక్షత్రాలుగా అమ్మవారికి హారతిని సమర్పిస్తారు. వాటిని దర్శించుకోవడం అదృష్టంగా భక్తులు తలుస్తారు. పంచహారతులు పూర్తయిన తర్వాత కర్పూర హారతితో ఈ కార్యక్రమం ముగుస్తుంది. పంచ హారతి: పంచేంద్రియాలతో పంచభూతాల సాక్షిగా సమర్పించే హారతిగా దీన్ని భావిస్తారు. పంచభూతాలు మానవాళి మనుగడకు దోహదపడతాయన్నది భావన. ఓంకార హారతి: సర్వ మంత్రాలకు మూలమైనది ఓంకారం. త్రిమూర్తి స్వరూపంగా భావించే ఓంకారంతో ఇచ్చే హారతి.. సర్వమంత్రాలతో







# అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయానికి చర్యలు : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** అట్రాసిటీ కేసుల్లో బాధితుల రక్షణ, దోషులకు శిక్షలు, బాధితుల పునరావాసంతో పాటుగా సత్వర న్యాయానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. చట్టాలు పౌర హక్కుల పట్ల సమాజంలో అవగాహన కల్పించేందుకు పర్యవేక్షక కమిటీ సభ్యులు అంకితభావంతో పాటుప డాలన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మూడవ త్రైమాసిక ఎస్సి, ఎస్టి అట్రాసిటీ పౌర హక్కుల రక్షణ చట్టంపై జిల్లాస్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో నిర్వహించారు. తొలుత గత సమా వేశపు మినిట్స్‌పై తీసుకున్న చర్యలను జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని జ్యోతిలక్ష్మి దేవి సభ్యులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలకు నష్టపరిహారాలు అందిం చడంలో జిల్లా ఆరో స్థానంలో నిలిచిందన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల మరమ్మతుల పరిశీలనకు ప్రత్యేక అధికారి ఇంజినీరు విచ్చేసి నెలాఖరు నాటికి సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. వసతి గృహాలలో అంతగా అవసరం వాడకంలో లేని యంత్ర పరికరాల ను అవస రమైన వసతి గృహానికి తర లించి వినియోగించు కోవా లన్నారు. వసతి గహ బాల బాలికల ఆరోగ్య పరిరక్షణకై బేసిక్ ఎమర్జెన్సీ కొరకు ఐసిఐసిఐ లాంబార్డ్ గ్రూపు ఇన్సూరెన్స్‌ను సిఎస్ఆర్ ద్వారా ప్రవేశ పెట్టామన్నారు. తద్వారా రూ 50 వేలు బీమా పరిహారం అందుతుందన్నారు. ఎస్సి, ఎస్టిలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పశువుల కొట్టాలు కొబ్బరి ట్రెంచులు, ఉపాధి పనులు, కాలనీలలో అంతర్గత రోడ్లు కంపోస్ట్ పిట్లు వంటి పనుల ద్వారా కేటాయించిన రూ.65.16 లక్షలలో 48 శాతం వీరి సంక్షేమానికి వెచ్చించామన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా 44 యూనిట్లకుగాను రూ. 376 లక్షలు కేటాయించామన్నారు. గత త్రైమాసికంలో నమోదైన, పెండింగ్ అట్రాసిటీ కేసులు పౌర హక్కుల ఉల్లంఘన, బాధితు లకు న్యాయం పరిరక్షణ చర్యలు, పరిహారాలు చెల్లింపు తదితర అంశాలపై అధికా రులతో సమీక్షించారు. ప్రతి నెలా 30 వ తేదీన ప్రతి మండలంలో ని ఒక గ్రామంలో పౌరహ క్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వ హించేందుకు అన్ని చర్యలు తీసు కొని చట్టాలపై అవగాహన కల్పిస్తూ కేసుల నమోదును ఇంకా తగ్గించాలన్నారు. జిల్లా ఎస్పి రాహుల్ మీనా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధి తులకు న్యాయం చేసేం దుకు ముందుగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కేసుల దర్యాప్తు పూర్తి చేసి నిర్దేశిం చిన సమయంలోపు చార్జి షీటు దాఖలు చేయాలన్నా రు. కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చినప్పుడు వారితో గౌరవంగా పోలీస్ అధికారులు మెలగాల న్నారు. బాధి తులకు నష్టపరిహరం అందించి కేసులు నమోదైన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు పుణ్యమతుల రజిని, డిఆర్ఓ కె.మాధవి, ఆర్‌డిఓలు పి.శ్రీకర్, దేవరకొండ అఖిల, జిల్లాస్థాయి అధికారులు కమిటీ సభ్యులు మోహన కుమార్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చకపోతే పెన్షన్లు ఇవ్వం

### సచివాలయ ఉద్యోగులు ఎంపీడీఓకు వినతి సమర్పణ



**కొమరోలు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే వచ్చేనెల 1వ తేదీన లబ్ధిదారులకు ఇవ్వాల్సిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేస్తామని సచివాలయ ఉద్యుగులు తెలిపారు.

ఈమేరకు ప్రకాశంజిల్లా కొమరోలు మండల ఎంపీఢీఓ చెన్నారావుకు బుదవారం గ్రామ సచివాలయ ఉద్యుగల ఐక్యవేదిక వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ వాలంటరీలు చేయవలసిన పనులన్నీ తమచేత చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సచివాలయంలో పనులు వదిలేసి వాలంటీర్ల చేయాల్సిన పనులు తామెలా చేస్తామని దీనివల్ల పనిభారం పడడమే కాకుండా ప్రజలకు సకాలంలో సచివాలపనులు చేయలేకపోతున్నమాని విన్నవించారు. తక్షణమే తమసమస్యలు పరిష్కరించేవిదంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారినికి కమిటీ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**ఒకటి తరువాయి**

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** కాకినాడ జిల్లా ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. రసాయన పరిశ్రమల వ్యర్థాల ప్రభావం తమజీవనోపాధిపై పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయన్నారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలన్న పవన్ ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నానని వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించానన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్న డిప్యూటీ సీఎం దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయ కులకు స్థానం కల్పించాలని నిర్ణయించామన్నారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపా యాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని చెప్పారు. నష్ట పరిహారం గురించి కూడా కమిటీ చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని దాని ఆదారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ కళ్యాన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపుతోపాటు , ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు. పిఠాపురం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.నవీన్

**కృష్ణా ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా ఎం.నవీన్ కలెక్టరేట్లో జాయింట్ కలక్టర్ ఛాంబర్ లో బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం పాత్రికేయ ప్రతినిధులతో మాట్లాడుతూ అధికారుల సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ధాన్యం సేకరణ పై దృష్టి పెట్టీ రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలక్టర్ ను జిల్లాలో ఆర్ డి



ఓలు పౌరసరఫరాల శాఖ అధికారులు, పలువురు తహసీల్దార్లు కలసి అభినందలు తెలిపారు.

## పంచహారతి అందుకున్న కనకదుర్గమ్మ

**ఒకటి తరువాయి**

కొలిచిన దానితో సమానం. నాగ హారతి: భూభారాన్ని మోసే ఆదిశేషుని స్వరూపంగా నాగహారతిని భావిస్తారు. ఈ హారతిని దర్శించుకుంటే అమ్మవారి అనుగ్రహంతో పాటు ఆదిశేషుని ఆశీస్సులు లభిస్తాయని భక్తుల విశ్వాసం. కుంభ హారతి: భూగోళం కడవ రూపంలో ఉంటుంది. 14 లోకాల్లో ఉన్న సకలప్రాణులు అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకగా భావించే దుర్గమ్మకు ఈ హారతిని సమర్పించడం పూర్ణకుంభంగా భావిస్తారు. భక్తులు ఇష్టంగా ఈ హారతినిదర్శిస్తారు.

# అరటి నార యూనిట్లతో ఉపాధి

## అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

**అమలాపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** అరటి ఫైబర్ యూనిట్లు స్థాపించి పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారీ ద్వారా స్థానిక ప్రజానీకానికి జీవనోపాదులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉద్యాన, పరిశ్రమల కేంద్రం అధికారులను ఆదేశించారు బుధవారం డాక్టర్‌బిఆర్.అంబేద్కర్‌కోనసీమ జిల్లా కలెక్టర్ రాజ మహేంద్రవ రంలో అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను సందర్శించి, అరటి నార ఆధారిత చేతివత్తి ఉత్పత్తుల తయారీ ప్రక్రియను స్వయంగా ఉద్యాన అధికారి బివి.రమణతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రమణ ప్రాజెక్టు గురించికలెక్టర్ వారికి వివరిస్తూ రావులపాలెం మండలంలో అరటి నార సేకరణ జరుగుతోం దన్నారు. సేకరించిన నార ద్వారా రాజమ హేంద్రవ రంలో చేతివృత్తి ఉత్పత్తుల తయారీ జరుగుతోందన్నారు. స్థానికం గా అరటి సాగు అవుతున్న రావులపాలెం ప్రాంతంలో అరటి నార ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని పెంచ డంతో పాటు గ్రామీణ స్థాయిలో చిన్న చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను సష్టించే అవకాశాలను అరటి ఫైబర్ పరిశ్రమ సృష్టించగలదన్నారు. కోనసీమ జిల్లాలో సుమారు 24వేల ఎకరాలలో అరటి సాగు జరుగుతోందన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర



ప్రకారం కిలో నారా ధర సుమారు రూ.200 ఉండ టంతో, రైతులకు ఒక ఎకరానికి రూ.32 వేల నుంచి రూ.40వేల వరకు అదనపు ఆదాయం లభి స్తుంద న్నారు.అదనంగా, ఒక ఎకరం నుంచి లభించే 8-10 టన్నుల వ్యర్థాన్ని పశువుల ఎరువుతో కలిపి నాణ్యమైన వర్మికంపోస్ట్ తయారు చేయవచ్చున న్నారు.పొటాష్ అధికంగా ఉండే ఈ వర్మీ కంపోస్ట్ తయారీ సేంద్రీయ వ్యవ సాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. రైతులు ఈ వర్మికంపోస్ట్‌ను తమ సొంత పొలాలలో ఉపయోగించ డం ద్వారా సాగులో పెట్టు బడి ఖర్చులను తగ్గిం చుకోవచ్చునన్నారు. లేదా దానిని విక్రయించడం ద్వారా రూ.50 వేల వరకు అదనపు ఆదాయం పొంద వచ్చునన్నారు.ఈ విధంగా, అరటి బొందలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా కోనసీమ జిల్లా రైతులకు గణనీయ మైన ఆర్థిక లాభాలను ఆర్జించడమే కాకుండా గ్రామీణ స్థాయిలో అనేకమందికి ఉపాధి అవకాశాలు గణనీయంగా లభిస్తాయన్నారు. ఈ సందర్శన కలెక్టర్ రావులపాలెంలో అరటి నార సేకరణలో మరియు రాజమహేంద్ర వరంలో చేతివత్తి ఉత్ప త్తుల తయారీలో నిమగ మైన యూనిట్ స్థాపకురాలు కృష్ణవేణినికి సంబంధించి వారి ప్రయత్నాలను కలెక్టర్ ప్రశంసించారు.

ఈ రకమైన ఆవిష్కరణలను విస్తరించడం ద్వారా రైతులు మరియు గ్రామీణ కళా కారులను సాధికార పర చాలని కలెక్టర్ తెలిపారు ఈ నారలను టెక్స్‌టైల్స్, చేతివృత్తి ఉత్పత్తులు, తాడులు, బ్రష్‌లు, కుషన్‌లు వంటి వివిధ ఉత్పత్తుల తయారీకి ఉపయోగ పడుతున్నా యన్నారు. ఈ పర్యావరణ హిత ప్రక్రియకు కనీస యంత్రాలు కనీస నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమన్నారు.

ఈ యూనిట్లు కోనసీమ లోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలకు అనువైనవన్నారు. రైతులకు అదనపు ఆదాయం, సుస్థిరమైన గ్రామీణా భివృద్ధిని ప్రోత్స హిస్తుం దన్నారు. అరటి నార సేకరణ యొక్క ప్రయోజనాలు తెలుపుతూ జనపనార కంటే 1.5 రెట్లు ఎక్కువ బలం కలిగినదని,వ్యర్థాలు లేని పర్యావరణ అనుకూల ప్రక్రియనీ కనీస యంత్రాలు కొద్దిపాటి నైపు ణ్యం కలిగిన కార్మికులు అవసరమన్నారు. జీవ అవక్షేపణ ఉత్పత్తుల తయారీ వ్యవసాయ జీవ వ్యర్థాల తయారీ, అధిక ఎగుమతి సామర్థ్యం కలిగిన కుటీర పరిశ్రమలకు అనువైన దన్నారు.తక్కువ పెట్టుబడి, త్వరిత లాభాలు కలిగి ఉన్న పరిశ్రమన్నారు .అరటి నార గ్రేడ్‌లు అనువర్తనాలు, మృదువైన నారతో సింథటిక్ టెక్నాలజీతో కలిపి కలిపి అలంకారం వస్తువులు, దుస్తులు, హ్యాంగింగ్స్ టేబుల్ తదితర వస్తువులు తయారు చేయవచ్చన్నారు.

# జలాశయాలకు భారీగా నీరు



**తాడేపల్లి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఎగువనున్న జలాశయాలు నిండి దిగువకు నీరు విడుదల చేస్తున్న నేపథ్యంలో సాయంత్రానికి శ్రీశైలం జలాశయం నుండి 3,42,506 క్యూసెక్కులు నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వచ్చి చేరుతోంది. దీంతో సాగర్ ప్రాజెక్టు 26 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 12 గేట్లను 5 అడుగుల వరకు, 14 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,93,262 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.50 అడుగులవద్ద ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 302.9125 టీఎంసీలుంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,495 క్యూసెక్కులను, కుడికాల్వ ద్వారా 9500, ఎడమ కాల్వ ద్వారా 3549, ఎస్ఎల్‌బిసిద్వారా 2400, లో లెవల్ కెనాల్ ద్వారా 300, మొత్తం గా 3,42,506 క్యూసెక్కుల ను విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాడేపల్లిలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది వరద ఉధృతి దృష్ట్యా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సాయంత్రానికి 4 లక్షల11 వేల క్యూసెక్కుల నీరు బ్యారేజీ వద్దకు చేరుతుండగా అంతే స్థాయిలో నీటిని బ్యారేజీకున్న 70 గేట్లు ఎత్తి దిగువకు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. నదీ పరివా హక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# గూగుల్ క్లౌడ్‌తో అవగాహనా ఒప్పందం




**గండేపల్లి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్‌గా రాష్ట్రంలో తొలి యూనివర్సిటీగా ఆదిత్య నిలిచిందని ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ భాగస్వామ్యంతో ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్లు, అకడమిక్ ప్రోగ్రామ్‌లు, అండర్‌గ్రాడ్యుయేట్ పాఠ్యక్రమాల్లో భాగం కానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇండిస్టీ-లింక్డ్ ప్రాజెక్టులు, ఇంటర్‌షిప్‌లు, పరిశోధనా సహకారాలు వంటి అవకాశాలు కల్పించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా గూగుల్ క్లౌడ్ రీజినల్ హెడ్ శ్రీసిద్ధార్థ దల్వాడి, హెనోటిక్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సిఇఒ బి.మల్లేశం పాల్గొన్నారు 'విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీకి తగినట్లుగా, పరిశ్రమలకు సిద్ధం చేయడంపై దృష్టి సారించినట్లు వైస్-చాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్ అన్నారు. ఎలైట్ డిజిటల్ క్యాంపస్ ద్వారా ఎ1 ఆధారిత విద్యా వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సలర్లు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎస్.రమాశ్రీ ప్రో వైస్-చాన్సలర్లు డా. ఎ. రమేష్, డాక్టర్ రవి థంగజాం, డాక్టర్ జి.సురేష్, కో.ఆర్డినేటర్ ఐటి విభాగం అధిపతి డాక్టర్ ఎం. రాజబాబు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**మామిడికుదురు (కోనసీమ) ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** నేటి సమాజంలోని మహిళల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యవంతమైన మహిళ- శక్తివంతమైన కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు కొనుకు ప్రేమ జ్యోతి, కడి అరుణ కుమారి లు అన్నారు పాశర్లపూడి, మొగలికుదురు లలో లూటు కుర్రు, నగరం పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ జాన్ లెవీ ల ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం,అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి, ఐసీడీఎస్ అధికారులు సమకూర్చిన పౌష్టికాహారాన్ని, కిట్లను పంపిణీ చేశారు. అసంక్రమిత వ్యాధుల నివారణకు సంబంధించి మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలనకు స్క్రీనింగ్ టెస్టుల నిర్వహణపై మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం నెలకొల్పుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాశర్లపూడి ఉప సర్పంచ్ తుండూరి బుజ్జి,చుట్టగుల్ల కిషోర్, పంచాయతీ కార్యదర్శులు, ఆయుర్వేద డాక్టర్ కనకదుర్గ,పి హెచ్ సి వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల వ్యాపార అభివృద్ధికి ఉద్యమ రిజిస్ట్రేషన్ దోహదం : ఎంపీపీ రాజ్యలక్ష్మి

**రౌతులపూడి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మహిళల వ్యాపారాభివృద్ధికి ఉద్యమ రిజిస్ట్రేషన్ ఎంతగానో దోతపడుతుందని ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల మహిళా సమైక్య కార్యాలయం నందుఏ. పి. ఎం. కె. త్రినాధమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమానికిఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూఎం. ఎస్. ఎం. ఈ లో ఉద్యమ రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉండటం వల్ల బ్యాంకుల సహకారంతో రుణ సౌకర్యం పొందవచ్చును అన్నారు. దీంతో పారిశ్రామికవేత్తగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలను అందిస్తున్నాయన్నారు. అనంతరం సభ్యులు రిజిస్ట్రేషన్, ఉద్యమ ఆధార్ సర్టిఫికెట్స్ అప్డేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా పరిశ్రమల కేంద్రం నుండి విచ్చేసినఐ. పి. ఓ. సందీప్, డిఆర్డిఏ నుండి విచ్చేసిన నాన్ ఫామ్ ఏపిఎం విజయలక్ష్మి, సీసీలు బి. నాగమణి, టి సి హెచ్ అప్పలకొండ, సీత, రత్నరాజు, వివో ఏలు పాల్గొన్నారు.

# పరీక్ష ఫీజుపై కాలేజీ మెలిక

## ప్రిన్సిపాల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు



**మేడికొండూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్న విద్యార్థులు ఆ మొత్తాన్ని చెల్లిస్తేనే పరీక్ష ఫీజుల చెల్లింపునకు అనుమతిస్తామని విశదల అడ్డరోడ్డు వద్దగల ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం షరతు విధిస్తోందని విద్యార్థులు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం సరిచేయాలేగాని అందుకు విద్యార్థులను శిక్షించడం తగదన్నారు. దీనిపై కాలేజీ చైర్మన్ అయిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను విద్యార్థులు గతంలో కలవగా మొత్తం ఫీజులో సగమైనా చెల్లించాలంటున్నారని, దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థులు ఆందోళనకు దిగారని చెప్పారు. 6 తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉందని, అయితే ఈనెల 28వ తేదీ నుండి దసరా సెలవులు వస్తాయని, ఈ లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని యాజమాన్యం చెబుతున్న నేపథ్యంలో పరీక్ష ఫీజు కట్టాలంటే విద్యార్థులు ఎలా చెల్లించగలరని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం బాధ్యత తీసుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే యాజమాన్యాలకైనా ఆదేశాలిచ్చి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. పరీక్షల వేళ విద్యార్థులు చదువులు మీద శ్రద్ధ పెట్టకుండా మానసిక ఆందోళనకు గురి చేయడం సరికాదన్నారు. ప్రిన్సిపాల్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు ఆందోళన చేసిన అనంతరం వారి వద్దకు ప్రిన్సిపాల్ వచ్చి మాట్లాడారు. తాను యాజమాన్యంతో సంప్రదిస్తాని, ఏ విషయం బుధవారం సాయంత్రం మరోసారి చర్చిద్దామని అన్నారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, సహాయ కార్యదర్శి యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుబ్బారావు కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఎం



**విజయవాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఫైనాన్సర్ల వేధింపుల కారణంగా మృతి చెందిన పసుపులేటి సుబ్బారావు (23) కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేసింది. బుధవారం వాంబే కాలనీ 60వ డివిజన్ "ఎ" బ్లాక్ అపార్ట్మెంట్ లో నివాసం వద్ద పసుపులేటి సుబ్బారావు భౌతికకాయాన్ని సిపిఎం నేతలు సందర్శించి నివాళులు అర్పించారు. సందర్శించినవారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి. హెచ్ బాబురావు, విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె. దుర్గారావు ఉన్నారు. ఈ సందర్భంగా బాబురావు, దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా ఆటో, మోటార్ కార్మికులు కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి బడా కంపెనీల యాప్ ల కారణంగా ఆటో, క్యాబ్, డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు కారణంగా ఆటో, క్యాబ్, డ్రైవర్ల కుటుంబాలు రోడ్లు పాలు కావటంతో పాటు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. ఆటో ఫైనాన్షియర్లు రోజులు లేట్ అయితే చక్ర వడ్డీలు వేయడంతో ఫైనాన్సుల్ కట్టలేని పరిస్థితిలో ఆటో డ్రైవర్లు ఉన్నారని తెలిపారు. గతంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేక నకిలీ మందులతో ఆత్మహత్యలు చేసుకునేవారిని ఇప్పుడు ఆటో, మోటార్ కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పసుపులేటి సుబ్బారావు (23) ప్రైవేట్ ఫైనాన్సర్ల వేధింపులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని, సుబ్బారావుకి భార్య ధరణి తోపాటు 18 నెలల బాబు ఉన్నారని వారి కుటుంబం దిక్కులేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం స్పందించి సుబ్బారావు కుటుంబానికి రూ. 10 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు కారణంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లకి రోజుకి 200 రూపాయలు కూడా ఆదాయం రావడంలేదని కాబట్టి ఆటో, క్యాబ్ యజమానులతో పాటు ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కి సంవత్సరానికి రూ. 25,000 ఆర్థిక సహాయం ప్రకటించాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వేలాది రూపాయలు జరిమానాలు పడే జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ బ్యాంకుల ద్వారా ఆటో కొనుగోలుకు సబ్సిడీ ద్వారా బ్యాంకు రుణాలు ఇస్తే ప్రైవేట్ ఫైనాన్స్ భారీ నుండి బయట పడతారని తెలిపారు. బడా కంపెనీలకు రుణాలు రద్దు చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఫైనాన్సర్ల వద్ద ఉన్న రుణాలను కూడా మాఫీ చేయాలన్నారు. పసుపులేటి సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాబురావుతోపాటు కె.దుర్గారావు, నగర నాయకులు ఎస్.కె దుర్గావళి, డి. కోటయ్య, ఎ.వి రెడ్డి, పీరు సాహెబ్ తదితరులు ఉన్నారు.

# వర్షానికి కూలిన పెంకుటిల్లు



**సామర్లకోట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సామర్లకోటలో పెంకుటిల్లు కుప్పకూలింది. ఆ ఇంటిలో నివసిస్తున్న కుటుంబానికి తృటిలో ప్రమాదం తప్పింది. బాధితులు, స్థానిక కౌన్సిలర్ నేతల హరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణ పరిధిలోని 13వ వార్డులో ఎడ్ల కోటయ్య, ఎడ్ల నూకమణి, ఎడ్ల శ్రీను పెంకుటింటిలో నివాసం ఉంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా తడిచి పోయాయి. దీంతో రాత్రి కుటుంబామంతా నిద్రకు సిద్ధమవుతుండగా ఇంటిపై కప్పుతో పాటు సగానికి పైగా ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో దంపతులు ఇంట్లోనే ఉండగా ఇంటి పైభాగం కూలుతున్నట్లు శబ్దం వినిపించడంతో కుటుంబీకులు వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే తమకు ఇల్లు కట్టుకునే స్థోమత లేకనే పాత ఇంట్లో ఉంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కుటుంబీకులు కోరారు.

# ప్రమాదం అంచున ప్రయాణం



**కాకినాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఆర్‌టిసి సేవలు అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సరిపడా బస్సులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో అనేక అవస్థలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా విద్యాసంస్థల సమయాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తుంది. విద్యార్థులతోపాటు ఇతర ప్రయాణికులు ఫుట్ బోర్డులపై ప్రయాణాలు సాగిస్తున్న పరిస్థితి ఏర్పడింది. దీంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజా రవాణా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెతున్నాయి. కాకినాడ జిల్లాలో 304 ఆర్‌టిసి బస్సులు సేవలందిస్తున్నాయి. వీటిలో వెన్నెల ఎసి బస్సులు 2, నైట్ రైడర్స్ 2, అమరావతి 4, ఇంద్ర ఎసి బస్సులు 17, స్టార్ లైనర్ 4, సూపర్ లగ్జరీలు 57, అల్ట్రా డీలక్స్ 24, ఎక్స్ ప్రెస్‌లు 19, అల్ట్రా పల్లె వెలుగు 39, పల్లె వెలుగు బస్సులు 136 ఉండగా ఇవి రోజుకి 1,14,630 కిలోమీటర్లు నడుస్తున్నాయి. సరాసరి రోజుకి సుమారు 80 వేల మంది ప్రయాణిస్తున్నారు. రోజుకి దాదాపు రూ.52 లక్షలు వరకూ ఆర్‌టిసికి ఆదాయం సమకూరుతోంది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తుండడంతో సుమారు మరో 40 శాతం వరకూ ఆక్యుపెన్సి పెరిగిందని ఆర్‌టిసి అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రధాన రూట్‌లలో ఒంటి కాలిపై నిలబడి ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రద్దీ నేపథ్యంలో పలువురు ప్రయాణికులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఉచిత పథకం కారణంగా టిక్కెట్లు తీసుకుని ప్రయాణాలు సాగిస్తున్న వారంతా అసౌకర్యానికి గురవుతున్నారు. అనేక చోట్ల బస్సులలో సీట్ల కోసం మహిళలు బాహాబాహీకి దిగుతున్నారు. ఘర్షణ వాతావరణం నెలకొనడంతో సిబ్బందికి ఒత్తిడి తప్పడం లేదు. ప్రమాదకరమైన ప్రయాణంఉదయం, సాయంత్రం వేళల్లో విద్యాసంస్థలకు వెళ్లి వచ్చే విద్యార్థులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం సాగిస్తున్నారు. కళాశాలలకు సమయానికి హాజరు కావాల్సి ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఫుట్ బోర్డులపైనే వేలాడుతూ వెళ్లాల్సి వస్తుంది. పలు సందర్భాలలో ఇతర ప్రయాణికులు సైతం ఇదే పంథాలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. వివిధ సంస్థలలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులు నిత్యం రాకపోకలు ఆర్‌టిసి పైనే సాగిస్తున్నారు. వీరంతా విధిగా సమయానికి వెళ్లాల్సి వస్తుంది. దీంతో రద్దీ అనివార్యంగా మారింది. ముఖ్యంగా కాకినాడ, రాజమహేంద్రవరం, పెద్దాపురం, అమలాపురం వంటి పట్టణాలకు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో విద్యార్థులు ప్రజా రవాణా వ్యవస్థ ద్వారానే ప్రయాణం చేస్తున్నారు. అయితే ప్రమాదపు అంచున ప్రయాణం సాగుతున్న నేపథ్యంలో పలువురు విద్యార్థులు తరచూ చిన్న చిన్న ఘటనలలో ప్రమాదాలకు గురవుతున్నారు. సరిపడని బస్సులునిత్యం తుని నుంచి కాకినాడ, కాకినాడ నుంచి రాజమహేంద్రవరం, కాకినాడ నుంచి అమలాపురం వంటి ప్రాంతాలకు పదుల సంఖ్యలో బస్సులు నడుపుతున్నారు. అయితే ఇదే రోడ్లలో ప్రయాణాలు సాగించేవారు ఎక్కువగా ఉంటున్నారు. దీంతో ప్రస్తుతం ఉన్న బస్సుల సంఖ్య ఏమాత్రం సరిపోవటం లేదని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిన తర్వాత రద్దీ తీవ్ర స్థాయిలో పెరిగిన నేపథ్యంలో బస్సుల సంఖ్యను మరింతగా పెంచాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. ఫుట్ బోర్డులపై ప్రయాణాన్ని నివారించేలా ఆర్‌టిసి అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# పర్యావరణ పరిరక్షణకు కృషి

**కాకినాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేద్దామని ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల పిలుపునిచ్చారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఐడిఎ ఆధ్వర్యంలో 'ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ఆడుగులు వేద్దాం - కాలుష్యాన్ని నిర్మూలిద్దాం' అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల టన్నుల ప్లాస్టిక్ వాడుతున్నారని, కుప్పలు తెప్పలుగా పడివున్న ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తే భవిష్యత్ తరాలు ఆనందంగా ఉంటాయని అన్నారు. ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్‌కు



ప్రత్యమ్నాయంగా జనపనార సంచులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని, ఐడిఎ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది



**అంబాజీపేట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వక్కలంక సర్పంచ్ వాసంశెట్టి రేవతి పెదబాబు అధ్యక్షతన ముక్కామల పిహెచ్‌సి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అన్నారు. ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. డాక్టర్ కె.సుమప్రియ వైద్యసేవలు అందించారు. అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో మాచవరం పంచాయతీలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు అధ్యక్షతన వైద్య ఆరోగ్య అవగాహనా సదస్సు, తల్లి బిడ్డ ఆరోగ్య రక్షణ కోసం కార్డులు, జారీ, గర్భిణులు సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టమని వైద్యాధికారి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ శాంతాకుమారి మాట్లాడుతూ మహిళల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య అవగాహనా సదస్సును మహిళ లంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిహెచ్‌ఒ బి.అప్పారావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ స్పెషలిస్ట్‌లు, కంటి వైద్య నిపుణులు, మరియు రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ బొంతు పెదబాబు కొర్లపాటి గోపి, హెల్త్ అసిస్టెంట్ జెవిఎన్‌ఆర్.ప్రసాద్, దివాకర్, పంచాయతీ కార్యదర్శులు కెవివి.సత్యనారాయణ, తాతాజీకు, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆచంట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు అన్నారు. స్వచ్ఛ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 278 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని హైందవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పి హెచ్ సి లో అన్ని రకాల రక్త పరీక్షలూ అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల అనేక ప్రమాదాలు ఉన్నాయని, తల్లిదండ్రులు బాల్య వివాహాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలల శిశువు నుంచి వృద్ధుల వరకూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నేలపూడి బేబీ, వైస్ ఎంపిపి తాళం శ్రీనివాస్, జనసేన నాయకులు చిట్టూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీని ప్రయివేటుకు అప్పగిస్తే ఉద్యమిస్తాం

**భీమవరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా, వైద్య రంగాన్ని మరింత ఖరీదుగా మార్చేలా మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో ప్రయివేటోళ్లకు అప్పగించేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి దగ్గులూరు మెడికల్ కాలేజీ వరకూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెడికల్ కాలేజీ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపి పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్ మాట్లాడుతూ వైద్య విద్య ప్రభుత్వ రంగంలోనే ఉంటే ప్రజానీకానికి, రాష్ట్రాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. వైద్యరంగం ప్రభుత్వ అధీనంలో ఉన్న అనేక దేశాల్లో వైద్య సదుపాయాలు ప్రజలకు ఎలా అందించబడుతున్నాయో, కార్పొరేట్లపరమైతే ప్రజలకు ఎలా ఖరీదుగా మారుతున్నాయో కరోనా సమయంలో మనందరికీ తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పిపిపి విధానాన్ని తక్షణం విరమించుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రయివేటుపరమైతే పేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించడాన్ని నిరసిస్తూ పెద్దఎత్తున ఉద్యమాలకు ఎస్ఎఫ్ఐ సిద్ధపడుతోందన్నారు. గత ప్రభుత్వం




దోచుకుందని చెబుతున్న కూటమి ప్రభుత్వం, నేడు మెడికల్ కాలేజీలను అమ్మేసి ఎంత దోచుకుంటుందని ప్రశ్నించారు. తక్షణం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు లంకా కృష్ణమూర్తి, ఎంసిపిఐ(యు) నాయకులు కె.మహంకాళి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు 590 జిఒ జారీ చేసి మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరిస్తున్నారన్నారు. దీనివల్ల పేద విద్యార్థి తన లక్ష్యాన్ని ఎలా చేరుకుంటారని ప్రశ్నించారు. దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్‌కుమార్, బిఎస్పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈద శేఖర్‌బాబు మాట్లాడుతూ దేశ సంపదను దోచుకున్న బ్రిటిష్ వాళ్లే విద్య, వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంపదను దోచుకుంటూ విద్య, వైద్యాన్ని వ్యాపారం చేసి కార్పొరేట్లకు అప్పగిస్తోందని మండిపడ్డారు. మెడికల్ కాలేజీ ప్రయివేటీకరణను అడ్డుకునే వరకు ఎంత పెద్దస్థాయి ఉద్యమానికైనా ప్రజలంతా ఐక్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యం అత్యంత ఖరీదైన వ్యాపారంగా మార్చి ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్, ఎపి సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్ర వీరన్న మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడాన్ని అందరూ వ్యతిరేకించాలన్నారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ నిర్వహణ నుంచి ప్రభుత్వం తప్పుకుని ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడం అంటే అతిపెద్ద అవినీతే అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మత్తే రాజ్‌కుమార్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ అధ్యక్షుడు సూడదాసు గంగయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, ఐలు జిల్లా నాయకులు రామాని కాస్ట్రో, జెవివి జిల్లా నాయకులు మల్లుల శ్రీనివాస్, రిటైర్డ్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి బిఎన్ఎస్.ప్రసాద్, రిటైర్డ్ తహశీల్దార్ బి.ప్రసాద్, ఎపి బహుజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బి.రమేష్, కాంగ్రెస్ పార్టీ సిసిఎల్ జిల్లా అధ్యక్షులు కాకర రాజ్‌కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠరావు, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, రైతుసంఘం జిల్లా నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చైతన్య ప్రసాద్, షేక్ వలీ, సిపిఐ జిల్లా నాయకులు సీతారాం ప్రసాద్ పాల్గొన్నారు.

## నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఎంపీడీవో రాజు



**నవాబుపేట (కోనసీమ) ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనుల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని రాజీ పడొద్దని గుత్తేదారులకు ఎంపీడీవో ఏ.రాజు ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నవాబుపేటలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ అదనపు గదుల నిర్మాణాలను బుధవారం ఆయన స్థానిక కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. ఈ గ్రామ సచివాలయం భవనం సిబ్బంది సేవలకు ఇబ్బంది కలుగుతుందని అదనపు గదుల నిర్మాణానికి సుమారు రూ. 5 లక్షలు పంచాయతీ నిధులు మంజూరు చేసి నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణాలు పారదర్శకంగా నిర్మిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించారు. అలాగే ఆయన ఆదేశాలు, తరచు గ్రామాల పర్యవేక్షణతో పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. దీంతో ఎంపీడీవో రాజు జరుగుతున్న పనులను స్థానిక సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి నిర్మాణ నాణ్యతను, వాడుతున్న మెటీరియల్స్ ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి గుత్తేదారుకు పలు సలహాలు సూచనలు అందజేశారు. అలాగే వెూతుకూరులో వెూదుకూరులో జరుగుతున్న ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయా పంచాయతీలలో రికార్డులను తనిఖీ చేసి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నామాల సత్తిబాబు, మాజీ సర్పంచ్ గురు చంద్ర స్వరూప్, కార్యదర్శి సాయి ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమిత్వ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**భీమవరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** సమిత్వ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. విస్సాకోడేరు గ్రామ సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సమిత్వ సర్వేపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఎన్ని పిపిఎంలు ఉన్నాయి, ఇప్పటి వరకు ఎన్ని మ్యాపింగ్ అయ్యాయి, మ్యాపింగ్ చేసేటప్పుడు ఏ విధానాలను పాటిస్తున్నారని ప్రశ్నించారు. విస్సాకోడేరు గ్రామంలో స్వయంగా ఒక పిపిఎంను పరిశీలించారు. అలాగే స్వర్ణ పంచాయతీ వెబ్ పోర్టల్‌ను స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పన్నులను వసూలు చేస్తున్నారా, పెండింగ్ ఏమైనా ఉన్నాయా, డిమాండ్లు ఇస్తున్నారా, వసూలు చేసిన పన్నులను ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తున్నారా అని అడిగి ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విస్సాకోడేరు సచివాలయ పరిధిలో సమిత్వ గ్రౌండ్ ట్రూత్నింగ్ పనులు 88 శాతం పూర్తయ్యాయని, డిజిటల్ మ్యాపింగ్ 58 శాతం పూర్తయ్యాయని, నూరు శాతం శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సమిత్వ సర్వేలో నిర్లక్ష్యం వహించొద్దని, తప్పులు లేని నివేదికలను రూపొందించాలని అన్నారు. పంచాయతీలో పన్నుల వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిపిఒ ఎం.రామ్‌నాథ్‌రెడ్డి, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపిడిఒ వి.రెడ్డయ్య, ఇఒపిఆర్‌డి మల్లాది రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె.పవన్‌కుమార్, గ్రామ సర్పంచి బి.శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## బీమా పాలసీలపై జిఎస్‌టి తీసివేయడంపై హర్షం

**అమలాపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** బీమా పాలసీలపై జి ఎస్ టి తీసివేయడంపై ఏ ఓ ఐ యూనియన్ డివిజనల్ కమిటీ పిలుపు మేరకు అమలాపురంలో అధ్యక్షులు సానబోయిన వీరభద్రరావు అధ్యక్షతన ఏజెంట్ మిత్రులందరికీ అభినందనలు తెలియజేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక విధాల ఉద్యమాలు చేసిన ఏఓఐ యూనియన్ సెంట్రల్ కమిటీ, జోనల్ కమిటీ, డివిజన్ కమిటీ, బ్రాంచ్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ మధు బాబు, మేనేజర్ క్లాస్ 1 ఆఫీసర్స్ శేషగిరి, చక్రవర్తి, డి ఓ




రమేష్ బాబు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏ ఓ ఐ యూనియన్ సెక్రటరీ గుమ్మలూరు వినాయకరావు, ట్రెజరర్ దోమ్మేటి శివ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అయినవిల్లి నాగేంద్ర కుమార్, నాగబత్తుల సత్యనారాయణ, లక్ష్మి ,సత్యనారాయణ, గౌడ్, కె వీరాస్వామి, కె శ్రీనివాస్, బి గోవింద శెట్టి, కె మధు, డి వెంకటేశ్వర రావు, ఏజెంట్ మిత్రులు, పాలసీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది

**అంబాజీపేట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. వక్కలంక సర్పంచ్ వాసంశెట్టి రేవతి పెదబాబు అధ్యక్షతన ముక్కామల పిహెచ్‌సి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అన్నారు. ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. డాక్టర్ కె.సుమప్రియ వైద్యసేవలు అందించారు. అంబాజీపేట



పిహెచ్‌సి ఆధ్వర్యంలో మాచవరం పంచాయతీలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు అధ్యక్షతన వైద్య ఆరోగ్య అవగాహనా సదస్సు, తల్లి బిడ్డ ఆరోగ్య రక్షణ కోసం కార్డులు, జారీ, గర్భిణులు సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టమని వైద్యాధికారి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ శాంతాకుమారి మాట్లాడుతూ మహిళల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య అవగాహనా సదస్సును మహిళ లంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సిహెచ్ఒ బి.అప్పారావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ స్పెషలిస్టలు, కంటి వైద్య నిపుణులు, మరియు రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ బొంతు పెదబాబు కొర్లపాటి గోపి, హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్, దివాకర్, పంచాయతీ కార్యదర్శులు కెవివి.సత్యనారాయణ, తాతాజీకు, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# మహిళల ఆరోగ్య పరిరక్షణకు - స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ : డాక్టర్, సౌమ్య



**ఆత్రేయపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే తద్వారా గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలోపయనిస్తాయాని,స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం మహిళలకు ఎంతో దోహదపడుతుందని వైద్యాధికారి డా. పి సౌమ్య అన్నారు. ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అభివృద్ధి దిశలో పయనిస్తుందని,ప్రతి కుటుంబంలోని మహిళలు పిల్లలు పుట్టుక నుండి వ్యాధులు రాకుండా టీకాలు ఇవ్వడం,కౌమార బాలబాలికలకు వ్యాక్సిన్ చేసి హెచ్.బి పరీక్షలు నిర్వహించి నమోదు చేసుకోవాలని తెలిపారు. మహిళలకు కిశోర బాలికలకు స్క్రీనింగ్, రక్తపరీక్షలు చేయుట ద్వారా రక్తహీనతను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, హెస్.బి, టి. బి పరీక్షలు, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లో అనుమానిత కేసులను గుర్తించి కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ కు రిఫర్ చేయుట వంటి సేవలు ఈ కార్యక్రమంలో జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల శ్రీనివాస్ , నాగిరెడ్డి సత్యనారాయణ , కూటమి నాయకులు వరదా సూర్యనారాయణ, గంటా రామకృష్ణ, దుగ్గిరాల సుబ్బలక్ష్మి, తణుకు కొండలరావు, మలసాని సత్యనారాయణ, వైద్య సిబ్బంది శాంతి, దుర్గాదేవి, రామచంద్రం, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కరణలతో విద్యారంగం అధోగతి




**గుంటూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల ఫలితంగా విద్యారంగం అధోగతి పాలవుతోందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. అరండల్‌పేటలోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో కలిసి మాట్లాడుతూ ఈనెల 25న గుంటూరులోని వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో జరిగే రణభేరి సభ జయప్రదం చేయాలని కోరారు. 15వ తేదీ నుండి 19 వరకూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రణభేరి జాతాలకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని, ఆపేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదిస్తున్నారని, క్రమంగా పాఠశాలలు మూతపడుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 35 వేల ప్రాథమిక పాఠశాలల్లో మూడోవంతు ఏకోపాధ్యాయ పాఠశాలలేనని చెప్పారు. హైస్కూల్స్‌లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి పెంచటం, సెక్షన్లు కుదించడం, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం వంటివి చేశారన్నారు. ఉపాధ్యాయులపై పనిఒత్తిడి పెరిగిందని, డిఎస్సీ నియామకాల తర్వాత కూడా ఖాళీలు ఉంటాయని చెప్పారు. గిన్నిస్ రికార్డుల కోసం పాఠశాలల్లో కార్యక్రమాలు చేపడుతూ బోధన సమయాన్ని ప్రభుత్వం వృథా చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ కొత్త విధానం వల్ల విద్యార్థులు రాస్తున్న పరీక్ష పేపర్ల కంటే వాటిని మూల్యాంకనం చేయటానికి ఉపాధ్యాయులు రాస్తున్న రికార్డులే ఎక్కువగా ఉన్నాయన్నారు. హైస్కూల్ ప్లస్‌లో ఉపాధ్యాయుల్ని కేటాయించాలని, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమిషనర్‌ను నియామకంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, గత పిఆర్‌సి బకాయిలు, డిఎ బకాయిలు దాదాపు రూ.30వేల కోట్లు ఉంటాయన్నారు. బకాయిలు ఎప్పుడిస్తారో రూట్‌మ్యాప్ ప్రకటించాలన్నారు. ఆయా సమస్యలపై 15 నెలలుగా అధికారులు దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పట్టించుకోకుండా వేధింపులకు గురి చేస్తోందన్నారు.

ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న సాల్ట్ పథకం వల్ల విద్యారంగం నష్టపోతోందని, ఈ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఎక్కువగా నష్టపోతున్నారని చెప్పారు. విద్యారంగం బాగుపడాలంటే మంత్రి లోకేష్.. అధికారుల మాటలపై ఆధారపడితే ప్రయోజనం లేదని, ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కానీ సంఘాలకు మంత్రి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వట్లేదన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై జరిగే సభలో వేలాదిగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్.మల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ పాల్గొన్నారు.

# అభివృద్ధే నా ధ్యేయం



**నెల్లూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** పనులు చేయడానికి రాజకీయాలతో ముడిపెట్టకూడదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. ఎన్నికల వేల మాత్రమే పార్టీ జెండా, అజెండా ఉండాలని తరువాత అందరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గెటిచిన తరువాత పార్టీలతో పనేంటని ప్రశ్నించారు. నగరంలోని 12వ డివిజన్, చింతారెడ్డి పాలెంలో రూ.26 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మేన్ ఆనం అరుణమ్మతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క చింతారెడ్డి పాలెం గ్రామ అభివృద్ధికే రూ. కోటి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**భీమవరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో కలెక్టర్ నాగరాణితోపాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్ఒ బి.శివన్నారాయణరెడ్డి, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 194 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీ నుండి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ దేవాలయాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ఆదేశించారు. అనంతరం స్వమిత్వ, ఇపిటిఎస్ డాక్యుమెంట్స్ అప్లోడింగ్ ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. స్వమిత్వ సర్వేను వేగవంతం చేసి ఈ నెల 27వ తేదీ నాటికి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేత స్త్రీ నిధి రుణాలు పారదర్శక చెల్లింపులకు బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా గ్రామ సంఘాల సభ్యులకు బయోమెట్రిక్ డివైజ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డ్వాక్రా సంఘాలకు ప్రతియేటా సుమారు రూ.220 కోట్ల స్త్రీ నిధి రుణాలుగా అందజేస్తున్నామన్నారు. జిల్లాలోని గ్రామ సంఘాలకు 850 బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్ఒ బి.శివన్నారాయణరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్. వేణుగోపాల్, గ్రామ సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే పరిపూర్ణమైన సంతానం



**ఆలమూరు (కోనసీమ) ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మహిళలను సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా చూడడంతో ఉత్తమ సంతానం సాధ్యమవు తుందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎన్ఎస్‌పిఏ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ ఎన్,లక్ష్మీ స్నేహ, డాక్టర్ డి.సాయికిషోర్ అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీల పరిధిలోని మడికి శివారు చిలకలపాడు, జన్నాడ గ్రామాల్లో వారి ఆధ్వర్యంలో బుధవారం స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు టిఎన్‌వి.నాగలక్ష్మి, బి.వరలక్ష్మి, వై.అరుంధతి, అంగన్వాడీలు సమకూర్చిన పౌష్టికాహారాన్ని, కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అసంక్రమిత వ్యాధుల నివారణకు సంబంధించి మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం నెలకొల్పుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ఏఎంసీ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి కృష్ణ, పాలూరి బుల్లబ్బాయి, ఈదల రమేష్, కొత్తపల్లి నగేష్, పెనుమాక నరేష్, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, సీహెచ్ఎ ఎంఎస్ఎన్ రెడ్డి, హెచ్ఈఓలు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పి,శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఆర్.బాలామణి, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

## దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు 2025తో కార్మికులకు ప్రయోజనం

### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** శాసనసభలో ఆమోదం పొందిన దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు 2025 ద్వారా కార్మికులు, యజమానులకు మంచి జరగనుందని ఏపీ కార్మిక శాఖ మంత్రి సుభాష్ తెలిపారు. బిల్లు ఆమోదం పొందడాన్ని హర్షిస్తూ, మంత్రి వాసం శెట్టి సుభాష్‌ను కార్మిక సంఘాల ప్రతినిధులు, సచివాలయంలోని తన ఛాంబర్ లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోజువారీ పని గంటలు 8 నుండి 10కి పెంచినా, వారానికి 48 గంటలకే పరిమితం చేయడం వల్ల కార్మికులకు వారంలో రెండు రోజుల విశ్రాంతి లభించనుందన్నారు. ఓవర్‌టైమ్ గంటలు 150 నుండి 140కి తగ్గించగా, మహిళా కార్మికులకు రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పని చేసే అవకాశం కల్పించడంతో పాటు వారి భద్రతకు అవసరమైన చట్టపరమైన రక్షణలు కూడా ఏర్పాటు చేయడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయని మంత్రి తెలియచేసారు. ముందస్తు నోటీసు లేకుండా ఉద్యోగం నుండి తొలగించకుండా కఠిన నిబంధనలు అమలు చేయడం ద్వారా కార్మికుల హక్కులు మరింత బలపరచబడటంతో కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మంత్రి సుభాష్ తెలిపారు.

# పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా ధర్నా

**కాకినాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** కార్మికులకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం చేసిన పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడలో ధర్నా జరిగింది. స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. 8 గంటల పని విధానం కోసం 140 సంవత్సరాల క్రితమే కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించిందన్నారు. ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇందుకోసం ఎందరో కార్మికులు ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. అందుకు ప్రతిఫలంగా వచ్చిన 8 గటల పని విధానం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతూ వస్తుందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పని గంటలను పెంచుతూ 12 గంటల నుంచి 13 గంటల వరకూ కార్మికులతో పని చేయించుకోవచ్చని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయడం కార్మిక వర్గానికి ద్రోహం చేయడమేనని అన్నారు. పని గంటల పెంపుదల వల్ల తీవ్రమైన నిరుద్యోగ సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ పని గంటల పెంపుదల వల్ల మరింతగా నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులను రాత్రిపూట డ్యూటీ చేయించుకోవచ్చని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.




పగటి పూటే మహిళలకు రక్షణ లేకపోతే రాత్రిపూట రక్షణ ఎవరు కల్పిస్తారని నిలదీశారు. పని గంటల పెంచిన ప్రభుత్వం వేతనాలు ఎందుకు పెంచలేదన్నారు. 15 ఏళ్లుగా కనీస వేతనాల సవరణ చేయని పాలకులు కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకు పని గంటలను పెంపుదల చేసిందన్నారు. తక్షణమే కనీస వేతనాల సవరణ చేసి కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక వర్గ ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్‌ఆర్‌యు నాయకులు సిహెచ్ వెంకట్రావు, శ్రీనివాస్, తలుపులమ్మ, శేఖర్, రాజు, శ్రీను, లక్ష్మి, జ్యోతి, దుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడారు. పని గంటల పెంపుదల దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, తక్షణమే అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు టిఎల్.పద్మ, నాయకులు కాలే దేవి, లక్ష్మి, సత్య, ఉమా, చంటి, సిఐటియు నాయకులు గూనురు రమణ, డి.కృష్ణ, అప్పన్న పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర కోసం వినూత్న ఆలోచన

**- తులసి కోట పెట్టి పూజించిన సచివాలయ సిబ్బంది**



**మంగళగిరి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** రోడ్లపై చెత్త వేయ కూడదు అన్న ముఖ్యమంత్రి ఆదేశాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వినూత్న విధానాన్ని అనుసరిస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా ఎంత అవగాహన కలిగించినా కొంత మంది ప్రజల్లో చైతన్యం రావట్లేదని మంగళగిరి నగరంలోని ఒకటో సచివాలయం ఉద్యోగులు ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ప్రజలు చెత్త వేసిన చోట రోడ్డు పక్కన శుభ్రం చేసి ముగ్గులు వేసి తులసి కోటను పెట్టి సిబ్బంది పూజలు చేశారు. ప్రజలలో ఈ విధంగానైనా చైతన్యం వచ్చి ఇక్కడ చెత్త వేయకుండా ఉంటారని ఆశిస్తున్నామని సిబ్బంది చెప్పారు.

## ప్రతిపక్ష నేత హెూదాపై కోర్టులో న్యాయం జరుగుతుంది : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ప్రతిపక్ష నేత హెూదాను ప్రజలు ఇవ్వలేదు. అందుకే జగన్ కు ప్రతిపక్ష నేతగా హెూదా ఇవ్వాలని అడుగుతున్నట్లు మాజీ స్పీకర్, వైసీపీ నేత తమ్మినేని సీతారాం అన్నారు. అసెంబ్లీ లో నియమ నిబంధనలు మాకు తెలుసునని, ఇతర రాష్ట్రాల్లో సంఖ్యా బలంతో సంబంధం లేకుండా ప్రతిపక్ష హెూదా ఇస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పి జనార్దన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చారని గుర్తు చేసారు. జగన్ పై అనర్హత వేటు వేస్తామంటున్నారు...అనర్హత వేటు ఎలా వేస్తారో చూస్తామన్నారు. ప్రతిపక్ష నేత హెూదా అంశంలో కోర్టు లో న్యాయం జరుగుతుందని అనుకుంటున్నట్లు సీతారాం ఆశాభావం వ్యక్తం చేసారు.




# హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు

## : రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్**
**- ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి**
**- నేటి ట్రెండ్ కు అనుగుణంగా చేనేత దుస్తుల తయారీ**
**- నిపుణులు, ఫ్యాషన్ డిజైన్లతో చేనేతలకు శిక్షణ**
**- పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన : మంత్రి సవిత**

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ)



ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

### పట్టు సాగు పెంచేలా చర్యలు

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.